GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 22- 8-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

### ఖాజాగూడ లోని ప్రభుత్వ భూమిలో భారీ కమర్షియల్ నిర్మాణం..!

# అధికారుల పాత్రపై అనుమానాలు..!

**సర్వే నంబర్ 27/1లో ప్రైవేట్ నిర్మాణం.. అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు?**


**ప్రభుత్వ భూమిలో ఇంత ధైర్యంగా నిర్మాణం ఎలా సాధ్యం? అధికారుల తీరుపై విమర్శలు**

**అనుమతులు ఉన్నాయా..? అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదు?**

**నిర్మాణం వెనుక 'మతలబు' ఏమిటి? పూర్తి సమాచారంతో రేపటి కథనంలో మీ ముందుకు రానుంది.!**



**శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నంబర్ 27/1లో జరుగుతున్న భారీ కమర్షియల్ నిర్మాణం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ రికార్డులు, 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితాలో ఈ సర్వే నంబర్‌కు సంబంధించిన భూమి "స్టేడియం -- స్టేట్ గవర్నమెంట్" గా నమోదై ఉన్నట్లు పత్రాల ద్వారా తెలుస్తోంది.**



| S.No. | Name of the District | Name of the Mandal | Name of the Village | Sy.No. & Sub-Division (If any) | Town Sy.No. (If applicable) | House No. (If applicable) | Extent (Sq.Yards) | State Government/ Central Government |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 15 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 22/AA/2 | - | - | 3267 (0-27) | Sarkari - State Government |
| 16 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 23 | - | - | 14278 (002-38) | Sarkari - State Government |
| 17 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 27/1 | - | - | 146168 (30-08) | Stadium - State Government |
| 18 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 27/2/A | - | - | 9680 (2-00) | Poramboke - State Government |
| 19 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 27/3 | - | - | 24200 (5-00) | Poramboke - State Government |
| 20 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 28 | - | - | 154759 (31-39) | Gairan - State Government |
| 21 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 28/1 | - | - | 24200 (5-00) | Pacific Hospital - State Government |
| 22 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 28 | - | - | 178959 (26-39) | Gairan (22-22) - State Government Customs Dept (3-00) - Central Government CGG (1-17) - Central Government |
| 23 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 158 | - | - | 121 (0-01) | Sarkari - State Government |
| 24 | Ranga Reddy | Serilingampally | Khajaguda | 161 | - | - | 3267 (00-27) | Khabarastan - State Government |

DC & TAHSILDAR
SERILINGAMPALLY MANDAL
Deputy Collector & Tahsildar
Seri Lingampally Mandal

REVENUE DIVISIONAL OFFICER
RAJENDRANAGAR DIVISION

ADDL. COLLECTOR (Rev.)
RANGAREDDY DISTRICT

COLLECTOR
RANGAREDDY DISTRICT

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ బ్యూరో:** అయితే, ఇదే భూమిలో ఒక ప్రైవేట్ వ్యక్తి భారీ కమర్షియల్ నిర్మాణం చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉన్న ప్రాంతంలో ఇంత పెద్ద నిర్మాణం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అసలు ఈ నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎవరు మంజూరు చేశారు? రెవెన్యూ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకున్నారు? మున్సిపల్ / టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి భవన నిర్మాణ అనుమతి పొందారా? సంబంధిత చీూజలు ఉన్నాయా? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది. మరోవైపు, నిర్మాణం ఇంత బహిరంగంగా కొనసాగుతున్నా అధికారులు అడ్డుకోకపోవడంపై

మిగతా 2లో

# ఫతేనగర్ డివిజన్ పరిధిలో ఘనంగా శ్రీ వరలక్ష్మి వ్రతం



**బాలానగర్, ఆగష్టు 21 (క్రైమ్ మిర్రర్)** : శ్రావణ శుక్రవారం సందర్భంగా ఫతేనగర్ గ్రామంలో శ్రీ వరలక్ష్మి వ్రతం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. అంజన్ కుమార్ గౌడ్, ప్రియాంక గౌడ్ దంపతుల నివాసంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడపడుచుల సందడితో, భక్తుల కోలాహలంతో ఇంటి పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. అనంతరం మహిళలకు పసుపు, కుంకుమ, తాంబూలం అందజేసి సుమంగళిత్వం, కుటుంబ సౌభాగ్యం కోసం ఆశీస్సులు కోరుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని వరలక్ష్మీ అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

# కల్తీ మసాలా కేసులో పోలీసులకు నోటీసులు




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కల్తీ మసాలాల తయారీకి సంబంధించి పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ వికాస్ అగర్వాల్ తదితరులు దాఖలు చేసిన పిటిషన్‌పై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. కేసు దర్యాప్తును నిలిపివేస్తూ పిటిషనర్లకు తక్షణ ఉపశమనం కల్పించేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరావు నిరాకరించారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదిస్తూ.. ఆహార కల్తీకి సంబంధించి కేసులు నమోదు చేసే అధికారం పోలీసులకు లేదని, సోదాలు నిర్వహించిన సమయంలో పిటిషనర్ అకడ లేరని తెలిపారు. పోలీసుల అదుపులో ఉన్న మరో నిందితుడు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే పిటిషనర్‌పై కేసు నమోదు చేశారని, ఎలాంటి ఆధారాలు లేకుండా కేసు న మోదు చేసినందున దాన్ని కొట్టివేయాలని కో రారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావు వా దిస్తూ.. ఆహార కల్తీని అరికట్టేందుకు పోలీసులు తనిఖీలు, దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. మసాలా దినుసుల్లో ఇతర పదార్థాలను కలిపి ముఠాలుగా ఏర్పడి తయారు చేస్తున్న కల్తీ ఆహార పదార్థాలను ప్రజలు వినియోగిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

# మొహినాబాద్ మాజీ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య కుమారుడు, మొహినాబాద్ మాజీ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్ జన్మదిన వేడుకలు చేవెళ్లలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొల్లారం వెంకట్‌రెడ్డి, కాలే శ్రీకాంత్‌కు పూలమాల వేసి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాంత్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కాలే శ్రీకాంత్ ప్రజలతో సన్నిహితంగా ఉంటూ, యువతకు అందుబాటులో ఉండే నాయకుడిగా మంచి గుర్తింపు పొందుతున్నారని అన్నారు. ఆయనకు ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. కాలే శ్రీకాంత్ జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల సందర్భంగా ఫామ్‌హౌస్‌లో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో టంగుటూరు గ్రామ సర్పంచ్ బద్ధం హరితా కృష్ణారెడ్డి, పిలిగుండ్ల గ్రామ సర్పంచ్ స్వాతి కాంత్ రెడ్డి, పొద్దుటూరు గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నరసింహ, గోపులారం సర్పంచ్ రవీందర్ రెడ్డి, మోకిలా సర్పంచ్ శేఖర్, గోపులారా మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, కౌన్సిలర్లు ఆనంద్, గణేష్, కో ఆప్షన్ సభ్యులు, పర్వేద వార్డ్ మెంబర్ రవీందర్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రశాంత్, మల్లేష్, మైనార్టీ నాయకుడు మహబూబ్, నాయకులు పార్శి బాలకృష్ణ, రఘునందన్ రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్, జగదీష్, రమేష్ పాల్గొనారు.

# ఖాజాగూడ లోని ప్రభుత్వ భూమిలో భారీ కమర్షియల్ నిర్మాణం..! అధికారుల పాత్రపై అనుమానాలు..!




స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా? లేక నిర్మాణదారుడికి ఎవరైనా అండగా నిలుస్తున్నారా? అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద నిర్మాణం అధికారుల దృష్టికి రాకుండా ఎలా కొనసాగుతుందన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. అధికారులపై డబ్బుల కోసం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు, విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నప్పటికీ, వాటిపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో నమోదైన సర్వే నంబర్ 27/1లో జరుగుతున్న నిర్మాణంపై రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా విచారణ జరిపి, నిర్మాణానికి ఉన్న అనుమతులు, భూమి హక్కులు, చీూజలు తదితర అంశాలను బహిర్గతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ నిర్మాణానికి అనుమతి ఎవరిచ్చారు? నిర్మాణం వెనుక అధికారుల పాత్ర ఏమైనా ఉందా? అన్న ప్రశ్నలకు అధికారులు ఇచ్చే సమాధానంపైనే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ నిర్మాణానికి అనుమతి ఎవరిచ్చారు?**

**నిర్మాణం వెనుక అధికారుల పాత్ర ఏమైనా ఉందా?**

నిఘా వ్యవస్థలు నిద్రిస్తే.. క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది!

వ్యవహారానికి సంబంధించిన మరిన్ని కీలక వివరాలు, అందుబాటులో ఉన్న అధికారిక రికార్డులు, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, సంబంధిత అధికారుల పాత్రపై పూర్తి సమాచారంతో రేపటి కథనంలో మీ ముందుకు రానుంది. కొనసాగుతుంది... క్రైమ్ మిర్రర్.



Village Pahani Details Report

| S.No | Khata No | Pattadar Name | Father's / Husband's Name | Survey no / Sub-division no | Base Survey no | Land Type (Agriculture / Notional / Non-Agriculture) | Total Extent | Land Nature |
|---|---|---|---|---|---|---|---|---|
| 158 | 20000101 | Government Lands | Government Lands | 27/1 | 27 | Agriculture | 30.0800 | G. Land / Government Land / Government |



## ఘనంగా బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

### కాన్సర్ హాస్పిటల్ దగ్గర్లో 500 కుటుంబాలకు ఆహారాన్ని అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్

**కూకట్ పల్లి, ఆగస్టు 21 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన సందర్భంగా గురువారం రోజు బంజారా హిల్స్ లోని బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ప్రాంగణంలో క్యాన్సర్ వ్యాధి బాధితులకు, వారి 500 కుటుంబాలకు ఆహారం అందించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యలతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి నాయకులు సాయి, అనిల్, సాయి కుమార్, రాజు, లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ భ్రమరాంభా మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఆగస్టు 21 (క్రైమ్ మిర్రర్) :** శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంభా మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ధనలక్ష్మి అవతారంలో కొలువై ఉన్న అమ్మవారిని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పండుగ సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని కోరుకుంటూ అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్యామల, నరసింహులు, అఖిలేష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవించిన ఇద్దరు బాలురు అదుపులోకి

**బాలానగర్, ఆగస్టు 21 (క్రైమ్ మిర్రర్) :** గంజాయి సేవిస్తున్న ఇద్దరు 16 ఏళ్ల బాలురను బాలానగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వినాయక్‌నగర్ ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన పెట్రోలింగ్ సందర్భంగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. 2026 ఆగస్టు 20న సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో బాలానగర్ పోలీసులు వినాయక్‌నగర్ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కూల్చివేసిన ఓ ఇంటి సమీపంలో ఇద్దరు బాలురు అను మానాస్పదంగా సంచరిస్తుండటాన్ని పోలీసులు గమనించారు. పోలీసులను చూసిన బాలురు అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా, వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## టిబీజీకేఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**రామకృష్ణాపూర్, ఆగస్టు 21 (క్రైమ్ మిర్రర్ ):**రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్‌లో శుక్రవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబీజీకేఎస్) సమావేశం నిర్వహించారు. మందమర్రి ఏరియా టిబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఫిట్ కార్యదర్శిగా ముంద్రు జమదగ్ని, ఉప కార్యదర్శిగా సల్లూరి శ్రీకాంత్, సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ముద్దసాని కృష్ణ, సెంట్రల్ కమిటీ, ప్రెస్ అండ్ మీడియా ఇన్‌చార్జిగా నక్క సురేష్‌బాబు, అడ్వైజింగ్ సెక్రటరీగా ఎండీ ఆరిఫ్ ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా హీనా అంజుమాం, జాడి మౌనిక, పానుగంటి నరేందర్, మహేష్ విజయరావు, పులి విద్యాసాగర్, కె.కుమారస్వామి, చేరాలు ఎంపికయ్యారు. కమిటీ సభ్యులుగా లీలాల సుమన్, మాలెం మల్లేష్, డి.సంతోష్, డి.వెంకటేష్, కె.ప్రవీణ్, కొండా నవీన్, జి.సుశాంత్, మంగళగిరి ఈశ్వర్‌రావు, సుస్మిత, అనుషా తదితరులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:**ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు ప్రతి ఇందిరమ్మ ఇంటికి ఒక లక్షా అరవై ఐదు వేల రూపాయలు పాత బకాయిలు వెంటనే విడుదల చేయాలని సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక వరంగల్ క్రాస్ రోడ్డులోని తమ్మినేని సుబ్బయ్య భవనంలో వరగాని మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ ఖమ్మం రూరల్ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని మండి పడ్డారు. ఇండ్లు ఇస్తాము,ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రజా దర్బారు పేరుతో నిరుపేద ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుని ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలుచేయలేదని అన్నారు. మహిళలకు ప్రతి నెలా 2500 రూపాయలు ఇస్తామని, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామన్న హామీలు ఎటు పోయాయి అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలను నిరుపేదలకు అందించి బిల్లులను సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు, ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, మండల కమిటీ సభ్యులు చావా నాగేశ్వరరావు, పొన్నం వెంకట రమణ, కారుమంచి గురవయ్య, కొండం కరుణాకర్, భూక్యా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# అనాథ కుటుంబానికి 'అంజనిపుత్ర' అభయహస్తం

### రూ. 10 వేల ఆర్థిక సాయం అందించిన గుర్రాల శ్రీధర్

**రామకృష్ణాపూర్ ఆగస్టు 21 (క్రైమ్ మిర్రర్):** తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలిన బాధితురాలికి దాతలు అండగా నిలిచారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అమరావాది గ్రామానికి చెందిన జీలకర్ర బాణమ్మ ఇటీవల అనారోగ్య కారణంగా మృతిచెందడంతో ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటికే తండ్రి లేకపోవడం, ఇప్పుడు తల్లి కూడా మరణించడంతో ఆమె కుమార్తె ప్రియభారతి ఒంటరిదైంది. బాణమ్మకు నలుగురు సంతానం కాగా, ముగ్గురు కుమార్తెలకు ఇప్పటికే వివాహాలయ్యాయి. ఇంకా వివాహం కాని చిన్న కుమార్తె ప్రియభారతికి కుటుంబ బాధ్యతలు భారంగా మారాయి. తల్లి దశదిన కర్మ జరిపేందుకు కూడా దారి లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం అమరావాది గ్రామస్తుడు జిలకర సురేష్ దృష్టికి వెళ్లింది. సురేష్ ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న అంజనిపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ వెంటనే స్పందించారు. బాధితురాలికి తల్లి దశదిన కర్మ



ఖర్చుల నిమిత్తం రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని శుక్రవారం గ్రామస్తుల చేతుల మీదుగా అందజేశారు. ఆపద సమయంలో స్పందించి చేదోడుగా నిలిచిన గుర్రాల శ్రీధర్, సురేష్‌లకు బాధితురాలు, అమరావాది గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జిలకర మహేష్ ,మనోహర్, రాము,కిరణ్,ప్రవీణ్, రవి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల్లో రైల్వే స్టేషన్ పనులు పూర్తి కాకపోతే ముట్టడి – నున్నా నాగేశ్వరరావు

### రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పై నిర్లక్ష్యం గా వున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి అని స్టేన్ మేనేజర్ కు వినతిపత్రం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సంవత్సరాల తరబడి ఖమ్మం రైల్వే స్టేషన్ పనులు చాలా నత్తనడక సాగుతున్నాయి అని, ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్న సదరు కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి అని సి పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సి పి ఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. రైల్వే స్టేషన్ అంతా బృందం కలియతిరిగి అధ్వానంగా నడుస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి పనులు చాలా నత్తనడక గా ఆధునీకరణ పనులు నడుస్తుంటే ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఏమి చేస్తున్నారు అని ప్రశ్నించారు. మూడు ప్లాట్ ఫాం లపై అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు వుంది ఆరోపించారు. 34 కోట్లతో అభివృద్ధి పనులు అంతా చాలా నెమ్మదిగా నడవటం తో రోజు వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు అని విమర్శించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు వెంటనే పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. మంచి నీటి సౌకర్యం లేదు అని, ఎస్కలేటర్లు , లిఫ్ట్ పనులు పూర్తి స్థాయిలో కూడా చేయలేదు అని ఆరోపించారు. వెయిటింగ్




హాల్ పనులు పెండింగ్ లో వున్నాయి అని విమర్శించారు. రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద ముఖ్యమైన ఆఫీస్ కార్యాలయం, టికెట్ కౌంటర్ హాల్, అధికారుల ప్రధానమైన ఆఫీస్ లు ఇలా అన్ని పనులు నత్తనడకన నడుస్తున్నాయి అని విమర్శించారు. రాబోయే మూడు నెలల్లో రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తి కాకపోతే రైల్వే స్టేషన్ ను ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసురావు, మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, నాబూా జబ్బార్, దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనివాసురావు, నాగుల మీరా, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు

# ఆద్విక్ ఆర్యన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా

### కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో 300 మంది పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

**క్రైమ్ మిర్రర్, ఆగస్టు 21:**కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సరూర్ నగర్‌లోని పేద పిల్లల పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అద్విక్ ఆర్యన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ కడుపునిండా మధ్యాహ్న భోజనం అందించారు. అనంతరం కేక్ కట్ చేసి అద్విక్ ఆర్యన్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పుట్టినరోజు బాలుడు అద్విక్ ఆర్యన్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ తో పాటు సమితి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని సమితి ప్రతినిధులు కోరారు. మానవ సేవే మాధవ సేవ అనే ఆశయంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే వారు 8106876999 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.





# శ్రావణ శోభతో శివకేశవాలయం..!!

- శివకేశవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు, గ్రామస్తులు
- సామూహిక వ్రతాలతో ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుంది : అర్చకులు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని శ్రీ శివకేశవాలయంలో శ్రావణమాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రావణమాసంలో అత్యంత విశిష్టమైనదిగా భావించే వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజా మండపంలో మహిళలు కలశాలను ప్రతిష్ఠించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, భక్తి గీతాల మధ్య జరిగిన పూజా కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చార్యులు మాట్లాడుతూ.. శ్రావణమాసంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టత ఉందని, కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం, సౌభాగ్యం కలగాలని మహిళలు భక్తితో అమ్మవారిని పూజిస్తారని తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే పూజల ద్వారా కుటుంబ సభ్యులకు అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని,



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు. సామూహికంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించడం ద్వారా మహిళల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని అర్చకులు పేర్కొన్నారు. శ్రావణమాసంలో ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి, అమ్మవారి దర్శనం చేసుకోవాలని కోరారు. వ్రతం అనంతరం ఆలయ అర్చకులు మహిళలకు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సభ్యుల క్షేమం, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు, భక్తులు సహకరించారు.

# వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు

హాజీపూర్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్

**మంచిర్యాల ఆగస్టు 21 (క్రైమ్ మిర్రర్ ):** వర్షాలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం దొనబండ గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డెంగీ, మలేరియా వంటి కీటక జనిత వ్యాధులతో పాటు నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

### 30 ఏళ్లు దాటిన వారిపై దృష్టి

30 ఏళ్లు పైబడిన వారిలో అసంక్రమణ వ్యాధులైన రక్తపోటు, మధుమేహాన్ని ముందుగానే గుర్తించేందుకు పరీక్షలు నిర్వహించాలని డీఎంహెచ్‌వో సూచించారు. వివరాలను నమోదు చేసి, ఎన్‌సీడీ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయడంతోపాటు అవసరమైన వారికి సకాలంలో మందులు అందించాలని ఆదేశించారు. ప్రతి ఉపకేంద్రంలో డెంగీ, మలేరియా, సికిల్‌సెల్ తదితర పరీక్షల కిట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు.

### ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లాలి

ఆశా ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికీ



వెళ్లి ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులు, కీటక జనిత, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### పాఠశాలల్లోనూ తనిఖీలు

ఆశ్రమ, రెసిడెన్షియల్ పాఠశాలలను వైద్య సిబ్బంది సందర్శించి వంటగదులు, ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, వైద్యులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ పద్మ, వెంకట సాయి, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పవిత్ర శ్రావణ శుక్రవారం ఘనంగా వరలక్ష్మి వ్రతం

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 21:** పవిత్ర శ్రావణ శుక్రవారం సందర్భంగా భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వ్రతాన్ని శాస్త్రోక్తంగా ఆచరించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,





సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. వరలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

# కనకదుర్గ దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం


ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆలయ ఛైర్మెన్ 'మారగోని ఆంజనేయులు

ప్రత్యేక పూజలు చేసిన మునిసిపల్ ఛైర్మన్ పందిరి గీతా రమేష్





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల శ్రీకనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా.. రెండవ శుక్రవారం అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం సామూహిక వరలక్ష్మి వ్రతంలో మహిళలు పెద్ద సంఖ్యలో విచ్చేసి పాల్గొన్నారు. మహిళ ఆలయ ఛైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం శోభ కనబడుతుంది, అధిక సంఖ్యలో మహిళలు వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్నారు అని అన్నారు చిట్యాల మున్సిపల్ ఛైర్ పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ ఛైర్ పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, పెద్దకాపర్తి తిరుమలనాథ స్వామి దేవస్థానం ఛైర్మెన్ ఓర్సు రాజ్ కుమార్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం, కౌన్సిలర్లు దేశ బోయిన లత రాజేష్, బొబ్బలి సందీప రామ్ రెడ్డి, గాలి యాదమ్మ లింగయ్య, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తెరటుపల్లి హనుమంతు, సిల్వేరు మౌనిక శేఖర్, సాగర్ల గోవర్ధన్ విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ముఖ్య అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ నేతృత్వంలో అర్చకులు గోవింద్ మిశ్రా, దుర్గేష్ శుక్ల, సూరజ్ తివారి, శ్రీను శర్మ, కిరణ్ శర్మలు వరలక్ష్మీ వ్రతం, ఇతర పూజ కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమలకృష్ణమూర్తి వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, కుమ్మరి దేవి, ఏళ్ల మాధవి, భక్తులు, సేవకులు బెలిదె నర్మద, కోమటిరెడ్డి రజిత, వలకీర్తి చంద్రకళ, కోమటిరెడ్డి లక్ష్మి, చెన్నాలు, జ్యోతి, దోర్నాల మంజుల,కాచం జయశ్రీ జమాండ్ల కవిత, లక్ష్మి, జయశ్రీ, విజయలక్ష్మి, స్వప్న, సుజాత, మాధురి, బోనాల పద్మ, బొక్క మంజు, అరుంధతి, నామాల హరిత, అర్చకులు పాల్గొన్నారు.



## మునుగోడులో ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు

**మాజీ ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు ఆధ్వర్యంలో అన్నదానం**

**ప్రారంభించిన తహశీల్దార్ నేలపట్ల నరేష్**

**మునుగోడు (క్రైమ్ మిర్రర్), ఆగస్టు 21:** మునుగోడు మండల వ్యాప్తంగా వరలక్ష్మి వ్రతం పూజలు శుక్రవారం ఎంతో వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని పలు దేవాలయాలు మహిళా భక్తులతో కిక్కిరిసిపోయాయి. మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక వరలక్ష్మి వ్రత పూజల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహశీల్దార్ నేలపట్ల నరేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగ రోజున భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. మహిళలందరికీ వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద

## సాంకేతిక విద్యను విద్యార్థులకు దూరం చేయవద్దు.. డి ఎస్ ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎరవెల్లి జగన్



**కూకట్ పల్లి, ఆగస్టు 21 (క్రైమ్ మిర్రర్):** సాంకేతిక విద్యను పేద ,బడుగు ,బలహీన వర్గాల విద్యార్థులకు దూరం చేసే ప్రభుత్వ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ డిప్లమా స్టూడెంట్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎరవెల్లి జగన్ శుక్రవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో పాలిటెక్నిక్ విద్యతో పాటు ఐటిఐ, ఏటీసీ కళాశాలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో విలీనం చేస్తూ తెచ్చిన జీవో నెంబర్ 97 వలన పాలిటెక్నిక్ విద్యార్థులు, ఉపాధ్యాయులలో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పాలిటెక్నిక్ విద్య రెండు ముక్కలుగా విడిపోనిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పోరుబాట కట్టారని తెలిపారు. ఈ నిర్ణయంతోసాంకేతిక విద్య, స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి వెళ్లనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సాంకేతిక విద్యను విద్యాశాఖలోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలను కాపాడం కోసం సాంకేతిక విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోకపోతే విద్యార్థి సంఘాలను ఏకం చేసి పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# రూపారెడ్డి హత్యకు నిరసనగా మునుగోడులో ప్రైవేట్ పాఠశాలల బంద్,నిరసన

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా కొండమల్లెపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మునుగోడు మండలంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు నిరసన తెలిపారు.. ప్రైవేట్ యాజమాన్యాల సంఘం (ట్రస్మా) మండల కమిటీ పిలుపు మేరకు మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. అనంతరం మునుగోడులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉపాధ్యాయులు, సంఘ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో శాంతియుత నిరసన తెలిపారు. రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కాసేపు మౌనం పాటించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యాబోధన అందించే ఉపాధ్యాయులపై ఇలాంటి దాడులు జరగడం దారుణమని, ఈ ఘటనకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ ట్రస్మ సంఘం మండల అధ్యక్షుడు నాతి సైదులు ఆధ్వర్యములో మునుగోడు పోలీస్ స్టేషన్‌లో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ప్రైవేట్ పాఠశాలల టీచర్లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సంఘం నాయకులు, జోసెఫ్,నన్నూరి సత్తిరెడ్డి,కొంపల్లి చంద్రమౌళి,మాదగోని బిక్షం





గౌడ్,జగన్ మోహన్ రెడ్డి,,లింగస్వామి, రేగులగడ్డ నరేష్,,జగన్, నరసింహ, రాసమల్ల అశోక్,శంకర్,కోటి,లింగయ్య,ఆకుల జ్యోతి, వెంకటేశ్వర్లు, మనోహర్, లింగమ్మ, శ్రీలత, సూర్యకళ, సునీత, స్రవంతి, గాయత్రీ, మండల ప్రైవేట్ పాఠశాలల టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డులు.. అదనపు ఛార్జీలు

**మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఆర్టీఐ సాధన కమిటీ వినతి**

**మంచిర్యాల, ఆగస్టు 21 (క్రైమ్ మిర్రర్):**ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తూ.. పురుష ప్రయాణికులపై అదనపు ఛార్జీల భారం మోపుతున్నారని ఆర్టీఐ సాధన కమిటీ ప్రతినిధులు ఆరోపించారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డులు ఏర్పాటు చేసి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని పేర్కొంటూ శుక్రవారం మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.



**రెండు రెట్ల ఛార్జీలపై ఆగ్రహం:**

మంచిర్యాల నుంచి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లే ఆర్డినరీ బస్సులకు 'ఎక్స్‌ప్రెస్' బోర్డులు ఏర్పాటు చేసి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని కమిటీ ప్రతినిధులు తెలిపారు. మంచిర్యాల నుంచి లక్సెట్టిపేటకు 25 కిలోమీటర్ల దూరానికి ఆర్డినరీ ఛార్జీ రూ.30 ఉండగా.. ఎక్స్‌ప్రెస్ పేరుతో రూ.60 వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. హాజీపూర్--మంచిర్యాల మధ్య 15 కిలోమీటర్లకు రూ.30, హాజీపూర్--లక్సెట్టిపేట మధ్య 10 కిలోమీటర్లకు రూ.30 ఆర్డినరీ ఛార్జీ ఉండగా.. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ.60 వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

**బస్సుల సంఖ్య పెంచాలి:**

గోదావరిఖని, జగిత్యాల, కోరుట్ల, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిరిసిల్ల, పరకాల డిపోల నుంచి ఎన్ని ఆర్డినరీ, ఎన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుస్తున్నాయనే వివరాలను అధికారులు వెల్లడించాలని కోరారు. తగినన్ని బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అరకొర బస్సుల్లో అధిక రద్దీతో నిల్చొని ప్రయాణించాల్సి వస్తోందన్నారు. వర్షాకాలం దృష్ట్యా బస్టాండ్ పరిసరాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. బస్సుల సంఖ్య పెంచడంతో పాటు అదనపు ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ సాధన కమిటీ జాతీయ సహాయ కార్యదర్శి వంగల వివేకానంద్, రాష్ట్ర కో-కన్వీనర్ గడప కృష్ణ, హాజీపూర్ అధ్యక్షుడు విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శులు పురేళ్ల శ్రీనివాస్, తునికి శ్రీనివాస్ నసూర్, రాథోడ్ సుభాష్ నాయక్, మందమర్రి అధ్యక్షుడు అలిశెట్టి నర్సయ్య, జిల్లా ఇన్‌చార్జి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రగతి విద్యాలయం ఉపాధ్యాయుల ర్యాలీ

**వనపర్తి ఆగస్టు 21క్రైమ్ మిర్రర్ :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు కలిసి నిర్వహించిన ర్యాలీలో ప్రగతి విద్యాలయం ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రూపారెడ్డి ఘటన నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు రక్షణ కల్పించేందుకు టీచర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ ను ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రగతి విద్యాలయం ఉపాధ్యాయులు ముందుండి నినాదాలు చేస్తూ, పాటలు పాడుతూ, తమ గళాన్ని బలంగా వినిపించారు. ఉపాధ్యాయుల భద్రత, గౌరవం మరియు హక్కుల కోసం ఐక్యంగా నిలబడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆనంతరం ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ మరియు ఎస్.పి గారికి వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయుల రక్షణే మా లక్ష్యం ఉపాధ్యాయుల ఐక్యతే మా బలం అని అన్నారు. టీచర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ సాధించేవరకు మా పోరాటం చేస్తామని వారు తెలిపారు





## వార్షిక తనిఖీల్లో పోలీస్ స్టేషన్ల పనితీరును పరిశీలించిన ఎస్పీ

**పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ**

**సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణ**

**బీట్ విధుల్లో నిఘా పెంచాలి**

**సరిహద్దుల్లో అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి**

**రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి**

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 21:** వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ శుక్రవారం హత్నూర పోలీస్ స్టేషన్, జహీరాబాద్ డీఎస్పీ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్, కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించారు. హత్నూర పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ, డీఎస్పీ సైదా నాయక్‌తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. అనంతరం కేసులకు సంబంధించిన వాహనాలు, ఆస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసు సంబంధిత ఆస్తులను కోర్టులో సమర్పించే వరకు జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, మిస్సింగ్ కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి పగలు, రాత్రి బీట్ విధుల్లో నిఘా పెంచాలని సూచించారు. సీసీటీఎన్ఎస్-2.0, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, సైబర్ క్రైమ్ పోర్టల్ తదితర సాంకేతిక అప్లికేషన్లపై సిబ్బంది పూర్తి స్థాయిలో పట్టు సాధించాలని ఎస్పీ సూచించారు. స్టేషన్ రికార్డుల్లో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరిస్తామనే భరోసా కల్పించాలని తెలిపారు. విలేజ్ పోలీసు అధికారులు తమ పరిధిలోని గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పెద్దలు, యువతతో సత్సంబంధాలు కొనసాగిస్తూ శాంతిభద్రతలకు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. అనంతరం జహీరాబాద్ డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్పీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచారం, దౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నెల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.రోడ్డు ఇంజినీరింగ్ లోపాలను సంబంధిత జాతీయ రహదారి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జహీరాబాద్ ప్రాంతం ఇతర రాష్ట్రాల సరిహద్దులకు సమీపంలో ఉన్నందున అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సరిహద్దుల్లో నాకాబందీ నిర్వహిస్తూ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణ, ఛేదనలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, స్వచ్ఛందంగా కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. జహీరాబాద్ డీఎస్పీ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉందని పేర్కొన్న ఎస్పీ, అధికారులు, సిబ్బంది పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు ప్రకటించారు. ఈ తనిఖీల్లో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, రూరల్ సీఐ హనుమంతు, టౌన్ సీఐ రవి, సబ్ డివిజన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## జన్వాడ గేటు వద్ద 2.80 కిలోల డ్రై గంజాయి స్వాధీనం





**నిందితుడి అరెస్ట్ -- బైక్, మొబైల్ ఫోన్, హ్యాండ్ బ్యాగ్ స్వాధీనం**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** విశ్వసనీయ సమాచారం మేరకు మొకిలా పోలీసులు జన్వాడ గేటు సమీపంలో తనిఖీలు నిర్వహించి గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 20.08.2026న అందిన విశ్వసనీయ సమాచారంతో జన్వాడ గేటు సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఆూ 29 దీఙ 3751 నంబర్ గల స్ప్లెండర్ ప్లస్ ద్విచక్ర వాహనంపై వస్తున్న బిజగన్నాథ్ మండల్ (42)ను పోలీసులు అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. అతని వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను పరిశీలించగా రెండు పార్సిళ్లలో మొత్తం 2 కిలోల 80 గ్రాముల డ్రై గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు, నిందితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్, గంజాయి తరలించేందుకు ఉపయోగించిన ద్విచక్ర వాహనం, హ్యాండ్ బ్యాగ్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు ఒడిశా ప్రాంతం నుంచి గంజాయిని తీసుకువచ్చి జన్వాడ ప్రాంతంలోని కూలీలకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు వెల్లడైనట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన మొకిలా పోలీసులు నిందితుడు జగన్నాథ్ మండల్‌ను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## అంగరంగ వైభవంగా ముగిసిన వరలక్ష్మీ వ్రత మహోత్సవ వేడుకలు

**అయ్యప్ప టెంపుల్లో అమ్మవారి నమస్మరణతో దద్దరిల్లింది**



**వనపర్తి ఆగస్టు 21 క్రైమ్ మిర్రర్:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో వరలక్ష్మీ వ్రత మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో మహిళలు అత్యంత భక్తితో నిర్వహించే వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని ఆలయంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ముందుగా ఆలయంలో కొలువై ఉన్న శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి అర్చకుల ఆధ్వర్యంలో అభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం పెబ్బేరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వెంకటేశ్వర్లు శర్మ అమ్మవారి మహిమతో పాటు వరలక్ష్మీ వ్రత విశిష్టతను భక్తులకు వివరించారు. వరలక్ష్మీ వ్రతం స్త్రీలకు ఎంతో పవిత్రమైన వ్రతమని, కుటుంబంలో సుఖశాంతులు, సౌభాగ్యం, ఐశ్వర్యం, ఆరోగ్యం కలగాలని కోరుకుంటూ మహిళలు భక్తిశ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరిస్తారని తెలిపారు. లక్ష్మీదేవి అనుగ్రహం పొందేందుకు శ్రావణ శుక్రవారం నిర్వహించే ఈ వ్రతానికి విశేష ప్రాధాన్యత ఉందని వివరించారు.

**లలితా త్రిపుర సుందరి అమ్మవారి విశిష్టత**

శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారు శక్తి స్వరూపిణిగా, జగన్మాతగా భక్తులు కొలుస్తారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా మనసుకు ప్రశాంతత, కుటుంబానికి శుభం, సౌభాగ్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. సృష్టి, స్థితి, లయలకు మూలమైన పరాశక్తి స్వరూపంగా లలితా త్రిపుర సుందరి అమ్మవారిని శ్రీవిద్యా సంప్రదాయంలో అత్యంత భక్తితో పూజిస్తారు. అమ్మవారి కృపతో భక్తుల జీవితాల్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, శాంతి వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు. వ్రత కార్యక్రమం అనంతరం అమ్మవారిని పల్లకిలో భజన కీర్తనలతో కొలువుదీర్చి ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. వరలక్ష్మీ వ్రత మహోత్సవాన్ని నిర్వహించేందుకు ప్రత్యేకంగా విచ్చేసిన అర్చకులు వెంకటేశ్వర్లు శర్మను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. తదుపరి భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయడంతో వ్రత మహోత్సవం ప్రశాంతంగా, వైభవంగా ముగిసింది. వరలక్ష్మీ వ్రత మహోత్సవం సందర్భంగా శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం అమ్మవారి నామస్మరణం మార్మోగింది. మహిళల సామూహిక వ్రతం, అమ్మవారి పల్లకి సేవ, భజన సంకీర్తనలు, తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణతో కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ఈ కార్యక్రమంలో. ఆలయ కమిటీ సభ్యులు. భక్తులు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.






## ప్రిన్సిపాల్ రూపారెడ్డి కి నివాళి అర్పించిన ట్రపస

**పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి : ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (క్రైమ్ మిర్రర్):** విద్యార్థుల చేతుల్లో దారుణ హత్యకు గురైన రూపారెడ్డి కి తెలంగాణ గుర్తింపు పొందిన ఆఫర్డబుల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రపస) గ్రేటర్ కుత్బుల్లాపూర్ కమిటీ ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ రంగారెడ్డి నగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాల ఆవరణలో ఆమె చిత్రపటానికి కోవొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ విధంగా తెగపడటం దారుణమన్నారు. ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు అనుచితంగా ప్రవర్తించడం తరచుగా అక్కడక్కడ వెలుగు చూస్తూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పట్ల తల్లిదండ్రులకు నియంత్రణ లేకపోవడం వాళ్లే ఇలాంటి సంఘటనలకు దారితీస్తుందని వారు వాపోయారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు లాంటి వాటిపై పాఠశాల ఆవరణలో తరచుగా అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు కూడా అంతే బాధ్యతాయుతంగా పిల్లల పట్ల వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు చెడు మార్గంలో వెళితే మందలించే హక్కు ఉపాధ్యాయుడికి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాజంలో ఉపాధ్యాయునికి గౌరవం పెరిగినప్పుడే ఉత్తమమైన పౌరులుగా పిల్లలు ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల స్థాయిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో జిల్లా నాయకులు బిర్రు ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, నర్సింహాలు, సి హెచ్ నర్సింహా గౌడ్, వీరన్న, మండల సంఘం నాయకులు కోలా వెంకటేష్, వినోద్ జాదవ్, దయాకర్ జనార్దన్, శ్రీశైలం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియూగించుకోవాలి : 93 బ్లాక్ అధ్యక్షుడు జయకుమార్ గుప్త




**కూకట్ పల్లి, ఆగస్టు 21 (క్రైమ్ మిర్రర్) :**కొల్లూరు ఫేస్..2, కేసీఆర్ నగర్ 93 బ్లాక్ లో ఆదివారం జరిగే సంక్షేమ సంఘం ఎన్నికల్లో బ్లాక్ కు చెందిన ఫ్లాట్ ఓనర్స్ తప్పక తమ ఓటు హక్కును వినియూగించుకోవాలి బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్త తెలిపారు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఫ్లాట్ ఓనర్స్ కు జయ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆదివారం జరిగే ఎన్నికల్లో జయకుమార్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం ప్రత్యేక ఎన్నికల నిర్వహణ అధికారుల సమక్షంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు కొనసాగుతాయని అనంతరం కౌంటింగ్ చేసి విజేతలకు ప్రకటిస్తారన్నారు. లబ్ధిదారులు మాత్రమే ఓటు వేయాలని, ప్రతి ఒక్కరు వారి ఇంటి పట్టా, ఆధార్ కార్డ్ ను తీసుకొని సమయం లోపు వచ్చి ఓటు వేయాలని జయకుమార్ గుప్త తెలియజేసారు. అస్లం అంజుమ్ అలమర, నళిని బకెట్, పరం జ్యోతి కొబ్బరికాయ, మూహాద్ హామీని ఫ్రాక్ , వాణి సిలిండర్, షేక్ నూర్జహాన్ గ్లాస్, సుజాత కుండ, సునీత కుక్కర్, వి.సునీత ఉంగరం గుర్తులపై పోటీ చేస్తున్నారు. గుర్తును గుర్తుంచుకొని అభివృద్ధి చేసే ప్యానెల్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపియించాలని జయకుమార్ తెలిపారు.

# సీఐటీయూ సీనియర్ నాయకులు బత్తుల గణపతి అనారోగ్యంతో మృతి

**నివాళులు అర్పించిన సిపిఎం, సీఐటీయూ రాష్ట్ర, జిల్లా నాయకత్వం**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సిపిఎం సీనియర్ నాయకులు, సీఐటీయూ విద్యుత్ శాఖా నాయకులు బత్తుల గణపతి గత కొన్ని నెలలుగా అనారోగ్య కారణాలతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడు పేట, టీచర్స్ కాలనీలోని స్వగృహంలో ఉన్న పార్థివ దేహానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సిపిఎం పార్టీ జెండాను కప్పి విప్లవ నివాళులు అర్పించారు. బత్తుల గణపతి బత్తుల భీష్మారావు తమ్ముడు ఈయనకి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు గణపతి విద్యుత్ శాఖలో ఉద్యోగం చేస్తూ సీఐటీయూ సంఘంలో చురుగ్గా పాల్గొనే వారు రిటైర్ అయ్యాక సిపిఎం పార్టీ సభ్యుడిగా సుదీర్ఘ కాలం పనిచేశారు. కామ్రేడ్ బత్తుల గణపతికి సీఐటీయూ అఖిల భారత కమిటీ తరుపున విప్లవ జోహార్లు తెలిపారు. విద్యుత్ రంగంలో సీఐటీయూ యూనియన్ అభివృద్ధికి పట్టుదలతో కృషి చేసిన నాయకుడనీ , పదవీ విరమణ అనంతరం సీఐటీయూ ఖమ్మం జిల్లా కమిటీలో ఆఫీస్ బేరర్ గా, హమాలీ మరియు ఇతర రంగాల్లో కార్మికుల ప్రయోజనాల కోసం నిబద్ధతతో పనిచేసిన కార్యకర్త , నాయకుడు బత్తుల గణపతి అని ఎం.సాయిబాబు రెడ్ సెల్యూట్ తెలిపారు. ఈ సంతాపం తెలిపిన వారిలో పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, నందిపాటి మనోహర్, ఆర్.ప్రకాష్, బివికే వై శ్రీనివాసరావు,వడ్లమూడి నాగేశ్వరరావు , ఆల్ పెన్షన్ల సంఘం నాయకులు , యూటీఎఫ్ నాయకులు, ఎఐటియుసి నాయకులు సింగ్ నరసింహారావు, సీతా మహాలక్ష్మి, సీఐటీయూ నాయకులు మోహన్ రావు, ఆంటోనీ, నాగేశ్వరరావు,నందిగామ కృష్ణ, పారుపల్లి ఝాన్సీ, బత్తుల లెనిన్ బందుమిత్రులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

### గణపతి కుటుంబానికి ఫోన్ లో పరామర్శ

సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,కేంద్ర కమిటీ సభ్యులు సాయిబాబు బత్తుల గణపతి కుటుంబ సభ్యులకి ఫోన్ లో పరామర్శించి కుటుంబానికి మనోధైర్యాన్ని అందించారు.

### నేత్ర దానం

బత్తుల గణపతి కుటుంబ సభ్యుల సమక్షంలో కామ్రేడ్ గణపతి కళ్ళను ఖమ్మం ఐ బ్యాంకుకు దానం చేశారు.

### ఈరోజు ఉదయం అంత్యక్రియలు

సీఐటీయూ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ బత్తుల గణపతి అంత్యక్రియలు ఉదయం పది గంటలకు జరుగుతాయని నాయకులు సీఐటీయూ శ్రేణులు పాల్గొనాలలి కోరారు.

# రూపా రెడ్డి హత్యను ఖండిస్తూ ఉపాధ్యాయుల నిరసన

**టీచర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ కోసం ఆర్డీవోకు వినతి**




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ కల్వకుర్తి విద్యాసంస్థల జేఏసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎమ్మార్వో కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభించి మహబూబ్‌నగర్ చౌరస్తాకు చేరుకుని మానవహారం నిర్వహించారు. అనంతరం రూపారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కన్నీటి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని ఉపాధ్యాయుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి మొదలుకొని ఇంజనీర్లు, వైద్యులు, సైనికులు, పోలీసులు, డ్రైవర్లు, జర్నలిస్టులు సహా ప్రతి రంగంలో పనిచేసే వారికి విద్యాబుద్ధులు నేర్పించేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. సాధారణ విద్యార్థులను దేశం గర్వించే గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొంతమంది తల్లిదండ్రులు పిల్లలను అతిగారాబంగా పెంచుతూ, వారు ఎలాంటి స్నేహాలు చేస్తున్నారు, బయట ఎవరితో తిరుగుతున్నారు, ఏం చదువుతున్నారు అనే విషయాలను పట్టించుకోకుండా పూర్తి బాధ్యతను ఉపాధ్యాయులపై నెట్టివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థుల మాటలను నమ్మి ఉపాధ్యాయులను అవమానించే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని తెలిపారు. విద్యార్థులు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, సమాజం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న వయసులోనే పిల్లలను బాధ్యతాయుతంగా పెంచుతూ, వారి ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి పెట్టాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా 'టీచర్స్ ప్రొటెక్షన్ యాక్ట్' తీసుకురావాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ తమ విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేకల రాజేందర్, సలీం పాషా, మస్న సత్యం, కర్నాటి రాజు, సత్యనారాయణ రెడ్డి, లింగమయ్య, నవీన్ తదితర ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా శ్రవణ్ కుమార్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా చెవ్వ శ్రవణ్ కుమార్ నియమింపబడ్డారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కాంతి కిరణ్ కి చెవ్వ శ్రవణ్ కుమార్ ధన్యవాదాలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సమిష్టిగా కృషి చేస్తానని శ్రావణ్ కుమార్ తెలిపారు.

# ఆరు నెలలుగా ఈఎస్ఐ మందుల కొరత..

**రెండేళ్లుగా సర్జికల్ ఐటమ్స్ కరువు!**

**2.44 లక్షల మంది ఇన్సూర్డ్ పర్సన్స్ లకు కనీస వైద్యం కరువు**

**సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం: పాండురంగారెడ్డి**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 21:** రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రి, దాని పరిధిలోని ఎనిమిది ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో నెలకొన్న మందులు, సర్జికల్ సామగ్రి కొరతపై సిఐటియు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆరు నెలలుగా మందులు, రెండేళ్లుగా సర్జికల్ సామగ్రి అందుబాటులో లేక కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించింది. సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు ప్రతినిధులు సెక్రటేరియట్‌లో ఈఎస్ఐ రాష్ట్ర వైద్య సంచాలకురాలు దాసరి హరిచందనకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సీనియర్ నాయకుడు ఎండీ వాజిద్ అలీ, ఈఎస్ఐ బోర్డు మాజీ సభ్యుడు బి. అర్జున్, సాండ్విక్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. రామచంద్రాపురం ఈఎస్ఐ నోడల్ సెంటర్ పరిధిలో సుమారు 2.44 లక్షల మంది ఐపీలు ఉన్నారని తెలిపారు. పటాన్‌చెరువు, ఇస్నాపూర్, పాశామైలారం, బొల్లారం, కాజీపల్లి, బంతపల్లి, సంగారెడ్డి, జయరామాబాద్, సదాశివపేట తదితర పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు ఈఎస్ఐ వైద్య సేవలపై ఆధారపడి ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం రక్తపోటు, మధుమేహానికి సంబంధించిన టెల్మా-ఏఎం, టెల్మా-హెచ్, టెల్మా-ఏఎంహెచ్, గ్లిమెపైరైడ్ వంటి మందులు కూడా కొన్ని డిస్పెన్సరీల్లో అందుబాటులో లేవని పేర్కొన్నారు. ఎలాస్టిక్ బెల్టు, నడుము బెల్టు, మోకాలి క్యాప్స్ వంటి ప్రాథమిక శస్త్రచికిత్స సామగ్రి కూడా కొరతగా ఉందన్నారు.

**బ్లడ్ ప్రాసెసింగ్ మిషన్ నిలిచిపోయింది**

రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో రక్తాన్ని ప్రాసెస్ చేసే ఆటోమేటెడ్ యంత్రం కొంతకాలంగా పనిచేయడం లేదని పాండురంగారెడ్డి తెలిపారు. వార్షిక నిర్వహణ ఒప్పందం కాంట్రాక్టర్‌కు సుమారు రూ.65 వేల బకాయి ఉండటంతో యంత్ర నిర్వహణ నిలిచిపోయిందని ఆరోపించారు. ఎక్స్‌రే యంత్రానికి అవసరమైన ఫిల్మ్‌లను సరఫరా చేసే సంస్థకు బకాయిలు చెల్లించకపోవడంతో వాటి సరఫరా కూడా నిలిచిపోయిందన్నారు.

**పరీక్షలకు టెస్ట్ కిట్లు, రియేజెంట్లు కరువు**

హెచ్‌బీఏ1సీ, సీరమ్ క్రియాటినిన్, థైరాయిడ్ ప్రొఫైల్, ఎల్ఎఫ్‌టీ, ఆర్ఎఫ్‌టీ, మూత్ర పరీక్షలు, మలేరియా, డెంగ్యూ తదితర పరీక్షలకు అవసరమైన టెస్ట్ కిట్లు, రసాయన రియేజెంట్లు అందుబాటులో లేవని తెలిపారు. టెటనస్ టాక్సాయిడ్ ఇంజెక్షన్లు, మూత్ర పరీక్ష కిట్లు వంటి ప్రాథమిక వైద్య సామగ్రి కూడా కొరతగా ఉందన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రి, డిస్పెన్సరీల్లో 365 రోజులకు సరిపడా అత్యవసర, ప్రాణరక్షక మందులు, రక్తపోటు--మధుమేహం మందులు, సర్జికల్ సామగ్రి, పరీక్షా కిట్లు, రియేజెంట్లను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. రక్త ప్రాసెసింగ్ యంత్రాన్ని మరమ్మతు చేయించి, నిర్వహణ బకాయిలను చెల్లించాలని, ఎక్స్‌రే ఫిల్మ్‌ల సరఫరాను పునరుద్ధరించాలని కోరింది. కార్మికుల నుంచి ఈఎస్ఐ చందాలు క్రమం తప్పకుండా వసూలు చేస్తున్నప్పటికీ, వారికి అవసరమైన వైద్య సేవలు అందకపోవడం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని పాండురంగారెడ్డి విమర్శించారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పారిశ్రామిక ప్రాంతాల కార్మికులను సమీకరించి ధర్నాలు, నిరసనలతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## అమీన్‌పూర్‌లో "పర్మిషన్" ముసుగులో బహుళ అంతస్తులు నిర్మాణం

- పర్మిషన్ ఒకటి, నిర్మాణం మరొకటి ఆమీన్పూర్ లో బిల్డర్ల వైఖరి
- మ్యాప్‌లో సెట్‌బ్యాక్.. క్షేత్రంలో ఎక్కడా?
- హెచ్ఎండీఏ పర్మిషన్ పేరుతో ఇష్టారాజ్య నిర్మాణం..!
- పర్మిషన్ ఉందంటూ నిబంధనలకు తూట్లు..!
- ఆరు అంతస్తుల భవనం.. సెట్‌బ్యాక్‌పై సందేహాలు..!
- పర్మిషన్ ఓకేనా..? నిర్మాణం నిబంధనల ప్రకారమేనా?
- సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణం..! అధికారుల పర్యవేక్షణ ఏది?
- నిద్రావస్థలో టౌన్ ప్లానింగ్ అధికారులు, రెచ్చి పోతున్న బిల్డర్లు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 20:** అమీన్‌పూర్‌లో హెచ్ఎండీఏ అనుమతుల పేరుతో జరుగుతున్న ఓ బహుళ అంతస్తుల భవన నిర్మాణంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆరు అంతస్తుల భవనానికి అనుమతి ఉందని నిర్మాణదారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో భవనం చుట్టూ అవసరమైన సెట్‌బ్యాక్ వదిలారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అగ్ని ప్రమాదం వంటి అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ ఇంజన్, అంబులెన్స్ భవనం వద్దకు చేరుకునేలా తగిన స్థలం ఉందా? భవనం చుట్టూ సహాయక చర్యలకు అవసరమైన ఖాళీ ప్రదేశం ఉందా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. హెచ్ఎండీఏ అనుమతి ఉందని చెబుతున్న నేపథ్యంలో, ఎన్ని అంతస్తులకు అనుమతి ఇచ్చారు, ఆమోదిత ప్లాన్‌లో ఎంత సెట్‌బ్యాక్ చూపించారు, ప్రస్తుతం నిర్మాణం అదే ప్లాన్‌కు అనుగుణంగా జరుగుతోందా అనే విషయాలను అధికారులు పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సీఎంసీ, టౌన్‌ప్లానింగ్, హెచ్ఎండీఏ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు



కోరుతున్నారు. నిర్మాణం అనుమతులకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అనుమతులకు అనుగుణంగానే నిర్మాణం జరుగుతున్నట్లయితే ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సూచిస్తున్నారు. బహుళ అంతస్తుల భవనాల నిర్మాణంలో అగ్నిప్రమాదాల సమయంలో అత్యవసర వాహనాలు చేరుకునే మార్గాలు, సెట్‌బ్యాక్, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు వంటి అంశాలను అధికారులు తప్పనిసరిగా పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. "పర్మిషన్ ఉంది" అనే మాటతో వ్యవహారం ముగించకుండా, ఆమోదిత ప్లాన్ ప్రకారం నిర్మాణం జరుగుతోందో లేదో అధికారులు స్పష్టం చేయాలని వారు కోరుతున్నారు. నిబంధనల ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకుంటారా? లేక అనుమతి ఉందనే కారణంతోనే వదిలేస్తారా? అన్నది అధికారుల స్పందనపై ఆధారపడి ఉందని స్థానికులు అంటున్నారు.

## సెప్టెంబర్ 28న ఖమ్మంలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం బహిరంగ సభను, 29, 30 తేదీలలో జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**వై ప్రకాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఐకేఎంఎస్**




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం లెనిన్ నగర్ లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు బజ్జూరి వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ దేశంలో రైతు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు కేంద్ర ప్రభుత్వం ఇటీవల 2025-26 సంవత్సరానికి ప్రకటించిన ధరలు సహేతుకంగా లేవని మొక్కజొన్న క్వింటా కి పది రూపాయలు వరికి పది రూపాయలు పెంచడం దారుణం అన్నారు. ప్రకటించిన రేట్లను సవరించి పెరిగిన ధరలకు అనుకూలంగా పంటల గిట్టుబాటు ధరను పెంచకపోతే రైతాంగం బ్రతకడం సాధ్యం కాదని వారు ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా తదితర దేశాలతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు రద్దు చేయాలని ఒప్పందం తిరుదేశాలకు ప్రయోజనకరంగా ఉండాలి తప్పదేశానికే మేలు చేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్రం మహాసభలు మంచిర్యాలలో సెప్టెంబర్ 8,9 తేదీలలో జరుగుతున్నాయని సెప్టెంబర్ 28,29,30 తేదీలలో ఖమ్మంలో జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఈ సభలలో రైతు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు కూలీల వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున రాబోయే రోజులలో ఉద్యమాలు నిర్వహించాలని చర్చించి సంగం బలోపేతం కోసం కర్తవ్యాలు తీసుకుంటామని ఈ సభలను జయప్రదం చేయవలసిందిగా రైతు కూలీలను వారు కోరారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు మందుల రాజేంద్రప్రసాద్, ఎం గిరి, ఎస్.కె కాసిం, లింగన్న, మురళి, అప్పారావు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## శక్తి స్కీమ్ ను వ్యతిరేకిస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన 97వ జీవో ద్వారా పాలిటెక్నిక్ విద్యను శక్తి స్కీమ్ పరిధిలోకి తేవడాని వ్యతిరేకిస్తూ, పాలిటెక్నిక్ విద్యను సాంకేతిక విద్యా శాఖ పరిధిలోనే కొనసాగించాలంటూ బీజేవైఎం కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో చింతల రాఘవేందర్ ముదిరాజ్ నేతృత్వంలో టీకేఆర్ పాలిటెక్నిక్ కాలేజ్ సమీపంలో రిజెక్ట్ శక్తి స్కీమ్ సేవ్ పాలిటెక్నిక్ అనే నినాదంతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నితిన్ పోరెడ్డి, దాసి పవన్, జెడి పవన్, హరే కృష్ణ, గుర్రం సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

